ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఆగస్టు 26, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



విద్యార్థుల ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య: హరీష్



రాష్ట్రంలో 4రోజులపాటు వర్షాలు



ఉత్తమ టీచర్ మారం పవిత్ర

## ఓయూ పూర్వ వైభవానికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది

**ఓయూ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీ**

**వర్సిటీకి ఏమేమి కావాలో ప్రణాళిక తయారు చేయండి .. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సభ పెట్టండి**

**అన్ని సమస్యల పరిష్కారానికి జీవోలు జారీ చేయిస్తా .. ఓయూ, తెలంగాణ మధ్య విడదీయలేని సంబంధం ఉందన్న సీఎం**

**15 రోజుల్లో కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తామని వెల్లడి.. 2 హాస్టళ్లు ప్రారంభించిన సీఎం, మరో 2 హాస్టళ్లకు శంకుస్థాపన**




హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్ వర్సిటీల మాదిరి తీర్చిదిద్దుదామని అన్నారు. ఓయూను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్ల కమిటీని నియమించాలని అధికారులను ఆదేశించారు. ఓయూకు ఎంత ఇచ్చినా తక్కువేనంటూ, ఏమేమి కావాలో ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజీ ఎదుట సభ ఏర్పాటు చేస్తే వస్తానని, అధ్యాపక ఉద్యోగాల సమస్యతో పాటు అన్ని సమస్యల పరిష్కారానికి అక్కడే వెంటనే జీవోలు జారీ చేయిస్తానని చెప్పారు. సోమవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మించిన పీజీ విద్యార్థుల దుందుభి, ఇంజనీరింగ్ విద్యార్థుల భీమా హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించనున్న మరో రెండు హాస్టల్ భవనాలకు, రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించే డిజిటల్ లైబ్రరీ రీడింగ్ రూంలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో వీసీ ప్రొఫెసర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో 'తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక' అనే అంశంపై ప్రసంగించారు. ఓయూ విశిష్టతను, ఉద్యమాల చరిత్రను వివరించారు. తెలంగాణ ఉద్యమంలో

(మిగతా 2వ పేజీలో)



## రాహుల్‌ను మోడీ, రేవంత్ ముంచడం ఖాయం

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ : బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని, ఇ ద్దరూ కలిసి రాహుల్‌గాంధీకి పెద్ద షాక్ ఇవ్వ టం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జోస్యం చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సిఎం రేవంత్‌రెడ్డి కలిసి ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ (రేవంత్ రెడ్డి) ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని మోదీ, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సిఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని ధ్వజమెత్తారు. పేదల ఖాతా ల్లో రూ.15లక్షలు వేస్తామని మోడీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చే యలేదంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిజెపి సీనియర్ నాయకులు అలూరి విజయభారతి, ప లువురు బిజెపి నేతలు కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధికార కాం గ్రెస్ పార్టీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజె పి పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా, తెలంగాణకు ద్రోహం చేయడంలో మాత్రం కలిసి పనిచేస్తున్నాయని సంచలన ఆ రోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి, ప్రధాని మోడీల మధ్య అంతర్గత ఒప్పందం ఉందని, దానివల్ల




## అనుమతి లేని కేబుల్స్‌ను తొలగించాల్సిందే

**::: హైకోర్టు**

అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్‌టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు



## బీహార్‌లో ఇండియా కూటమిదే గెలుపు

**::: రాహుల్ గాంధీ**

## ఓట్ చోరీతోనే బిజెపి గెలుపు



**::: పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

వర్ధన్నపేట (వరంగల్):రాష్ట్రం లో కాంగ్రెస్‌కు పోటీ ఏ పార్టీ లేదని, ప్రతిపక్షం అం తకన్నా లేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా, ఇల్లంద నుండి వర్ధన్నపేట వరకు పిసిసి చీఫ్‌తోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఎ నాగరాజు ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర జరిగింది. సోమవా రం రాత్రి జరిగిన పార్టీ జనహిత పాదయాత్ర సభ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవిత, %-% కెటిఆర్

## భరిస్తాం.. స్వప్రయోజనాలను పణంగాపెట్టం

**అమెరికా 50% టారిఫ్‌లపై మోదీ స్పష్టీకరణ**

**'ఆర్థిక' సమస్యకు పరిష్కారం కనుగొంటామని హామీ**

అహ్మదాబాద్: అధిక పన్నుల భారం మోపినా భరిస్తాంగానీ దేశ స్వప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ తెగేసి చెప్పారు. భారతీయ ఉత్పత్తులపై ఆగస్ట్ 27వ తేదీ నుంచి అమెరికా మోపిన 50 శాతం దిగుమతి టారిఫ్ భారంగా మారనున్న నేపథ్యంలో ప్రధాని స్పందించారు. సోమవారం సొంతరాష్ట్రంలో పర్యటన ఆరంభించిన ప్రధాని మోదీ రూ.5,477 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. తొలుత రెండు కిలోమీటర్ల మేర రోడ్‌షో నిర్వహించారు. తర్వాత అహ్మదాబాద్‌లోని నికోల్ ప్రాంతంలో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగించారు. " రైతులు, పశుపోషకులు, చిన్నతరహా పరిశ్రమల ప్రయోజనాలే భారత్‌కు ముఖ్యం. అదనపు టారిఫ్‌ల పేరిట మాపై పెనుభారం మోపినా భరిస్తాం. అంతేగానీ స్వప్రయోజనాలను పణంగా పెట్టబోం" అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ భారత్‌పై విదేశీ ప్రభావాన్ని మోదీ ప్రధా నంగా గుర్తు చేశారు.





## వారంలో మరింత యూరియా

**::: వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

హైదరాబాద్:రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్‌ఎంపీలు కేంద్రం పై తీసుకువచ్చిన ఒత్తిడితో ఈ వారం రోజుల్లో రాష్ట్రానికి 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందే అవకాశం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యూరియా %-% రాష్ట్రానికి వచ్చిన వెం టనే డిమాండుకు అనుగుణంగా జిల్లాలకు పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీచేశారు. %-% ఇతర దేశాల నుంచి యూరియా తెప్పించి, రాష్ట్రాలకు యూరియా సరఫరా చేయడంలో కేంద్రం ఘోర విఫలమైందన్నారు. కేంద్ర వైఫల్యాలను రాష్ట్ర ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నాలను రైతులు అర్థం చేసుకున్నారని తెలిపారు. %-% కేంద్రం తరఫున రాష్ట్ర రైతాంగానికి యూరియా సరఫరాలో జరిగిన ఆలస్యానికి చింతిస్తున్నట్లు మంత్రి తుమ్మల విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కేటాయింపుల ప్రకారంగా రావాల్సిన యూరియాను వెంటనే తెప్పించేందుకు ఎంత వరకైనా పోరాడుతామన్నారు. రామగుండం ఫెర్టిలైజర్ నుంచి రావాల్సిన యూరియాను తెప్పించడానికి ఇప్పటికే సదరు కంపెనీ ఎండీతో మాట్లాడిన విషయాన్ని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.





# తిరుమలనగర్‌లో గణేష్ విగ్రహ రజతోత్సవ వేడుకలు

## గత 25 ఏళ్లుగా గణేష్ విగ్రహం ఏర్పాటు... భక్తుల పూజలు





బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వార్డు డివిజన్ తిరుమల నగర్ కాలనీ లో హరి హర క్షేత్రం వద్ద తిరుమల నగర్ గణేష్ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 25వ సంవత్సరం రజితోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా నిన్న రాత్రి వినాయకుడి విగ్రహానికి స్వాగతోస్వం చేయడం జరిగింది. మహిళలందరూ ఆ దేవదేవుడు విగ్నేశ్వరుడికి మంగళహారతులతో, మేళ తాళల ధ్వనులతో , ఫ్లడ్ లైట్ల వెలుగులలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ 2025 ఈ సంవత్సరం కేదార్నాథ్ నమునాతో వినాయక మండపం కొలువుదిరనున్నది అని కమిటీ వారు తెలియజేయడం జరిగింది. ఈ స్వాగత కార్యక్రమంలో తిరుమల నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, హరి హర క్షేత్రం అభివృద్ధి కమిటీ సభ్యులు, 16వ వార్డు డివిజన్ వివిధ కాలనిలలోని వాసులు పాల్గొన్నారు.

# నగరంలో మట్టి విగ్రహాల పైనే మక్కువ.! ప్రతి ఇంటి ఇంటిలో వెలసిన మట్టి గణపతుల ప్రతిమలు

**రసాయన కలర్లతో తయారుచేసిన విగ్రహాలను పక్కన పెట్టిన యువతరం**

**మట్టి గణపతుల విగ్రహాల నే కొనుగోలు చేస్తున్న నేటి యువతరం**





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ నలుమూలల్లో మట్టి గణపతి విగ్రహాల పైన యువత, పిల్లలు మక్కువ చూపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ వైద్యులు, భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాల ను అందుబాటులో ఉంచి వాటిని వాడేలా ప్రజలను చైతన్య పరుస్తూ.! వినాయక చవితి సమీపిస్తున్న సమయంలో ఎన్నో కరపత్రాలను, పుస్తకాలను ప్రచురించి, పత్రాలు సోషల్ మీడియాలో ప్రకటనలు చేస్తూ,ప్రముఖుల చేత పుస్తక ఆవిష్కరణలు చేయిస్తూ పర్యావరణం పై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఆ కృషి ఫలితం నేడు ప్రజలపై ప్రభావం చూపెట్టాయి అనడానికి ఇదే సాక్ష్యం.!

పర్యావరణం పై ప్రజల్లో అవగాహన పెరగడం ఆనందమే అంటున్నారు ప్రకృతి ప్రేమికులు

మునుముందు ఇంకా మార్పు రావాలని కోరుకుంటున్నారు ప్రకృతి ప్రేమికులు సాగర్ కన్స్ట్రక్షన్ బిల్డర్ సూదాం శేఖర్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్,కల్లెట్ల నర్సింగ్ సాగర్, అక్కెనపల్లి వీరయ్య,శివానంద్ సాగర్,

# ఏసుక్రీస్తు సువార్తనులతో మోకాళ్ళ నొప్పులు మాయం.!

# వాడండి ప్రభువు నూనె డబ్బాలను!

**అన్యమత ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు బిరియాని ప్యాకెట్లు, చికెన్ పకోడీతో భోజనం**

**సంస్థాన్‌లో అన్య మతస్తుల విష ప్రచారం.. అడ్డుకున్న భారతీయ జనతా యువమోర్చా నాయకులు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్యమత విష ప్రచారాలు జోరుగా ఉప్పందుకున్నాయి ముఖ్యంగా హిందూ మతానికి విరుద్ధంగా ప్రచారాలు నిర్వహిస్తూ తమ మత ప్రాబల్యం పెంచడానికి కృషి చేస్తున్నారు, అన్య మతస్తుల ప్రచారంలో పాల్గొన్న ప్రజలను అడగగా తిరుపతి, యాదాద్రి దివ్య క్షేత్రాలను అవమాన పరుస్తారని తెలిపారు, యాదాద్రి దివ్య క్షేత్రానికి ప్రజలు వెళ్లేది సరదాలు తీర్చుకోవడానికి, లేదా కామాన్ని తీర్చుకోవడానికే వెళ్తారని ప్రచారం చెప్తున్నారని ఎన్నో సందర్భాల్లో ప్రజలు తెలిపారు, తిరుపతి యాదాద్రి కాదు ఎన్నో హిందూ దేవాలయాల పైన క్రీస్తు సభల్లో మాట్లాడుతారని ప్రజలు తెలిపినది వాస్తవమే నేడు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్య మతస్తుల ప్రచారం నిర్వహిస్తూ క్రీస్తు బోధనలు చేస్తే మోకాళ్ళ నొప్పులు మాయం అవుతాయని, నూనె సీసాలను అమ్మడం జరిగింది, క్రీస్తు బోధనలకు వచ్చిన భక్తులకు ప్రజలకు చికెన్ బిర్యానీలు, చికెన్ పకోడీ వంటలతో ప్రజలకు ఆశ చూపి, మత ప్రచారంతో పాటు కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు మాయం అవుతాయని నకిలీ వ్యాపారం చేస్తున్నారని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు అన్య మతస్తులు చేస్తున్న ప్రచార సభాస్థలికి చేరుకున్నారు వారిని బలంగా నిలదీయడంతో అన్యమతస్తులు అక్కడి నుంచి పారిపోయారు



## ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు

## 8300 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

దేవరకొండ ఆగస్టు 25 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్ విడుదల చేయాలని ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్మెంట్, స్కాలర్షిప్పులను విడుదల చేయాలని ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల్ల గోపీచంద్ తెలిపారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 8,300 కోట్లకు ఏర్పడి పెండింగ్లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ పథకాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఇంటర్మీడియట్,డిగ్రీ, పీజీ , ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థుల ఒత్తిడికి గురి చేస్తున్న యజమాన్యాలపై ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు విక్రమ్, భూష రాజు ఈశ్వర్, దమ్ముజు అమితేష్, సుశాంత్, చిన్ను, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు తక్షణమే యూరియా అందించాలి

## ::: పంటల దిగుబడులను కాపాడాలని సిపిఎం ధర్నా

మిర్యాలగూడ , ఆగస్టు 25:-( వార్త మిర్రర్) రైతులకు తక్షణమే యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా సోమవారం స్థానిక ఏ ఓ కార్యాలయం, రైతువేదిక ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్రం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే అందించిందన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, పంటలు సాగు చేసుకొని రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారన్నారు. నెల రోజులుగా సొసైటీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న యూరియా దొరకటం లేదన్నారు. ఇప్పటికే పంట ఏపుగా పెరుగుతుందని ఇలాంటి సమయంలో యూరియా చల్లకపోతే పంట నష్ట పోయే అవకాశం ఉన్నదని దాని ఫలితంగా పంట దిగుబడి తగ్గుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు దఫాలుగా యూరియా చల్లాల్సిండిగా యూరియా కొరత కారణంగా ఒకసారి కూడా చల్లలేదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య తీవ్రంగా ఉందని, రాష్ట్రానికి కేటాయించిన యూరియాను తెప్పించడంలో బిజెపి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, పట్టణ వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఊర్మిళ, అరుణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్రెడ్డి, గోవర్ధనా, కందుకూరి రమేష్, చౌగాని వెంకన్న, కృష్ణయ్య ఏసు, పులమ్మ, రాజ్యం, కరీం, లతీఫ్ పాల్గొన్నారు.



## రేవంత్ ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన ఒక పొలిటికల్ డ్రామా

### ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 25 ..... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ పర్యటన ను ఒక పొలిటికల్ డ్రామాగా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు అభివర్ణించారు. రేవంత్ ఉస్మానియా పర్యటనపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ " ఉస్మానియా పర్యటనన సీఎం రెడ్డి రాజకీయ ప్రసంగానికి వేదికగా చేసుకున్నారని ఆరోపించారు. దీని ద్వారా విద్యార్థులకు జరిగిన మేలు ఏమి లేదన్నారు. రేవంత్ రెడ్డి ఊకదంపుడు ఉపన్యాసం కాంగ్రెస్ శ్రేణులను ఉత్సాహ పరిచిందేమో గాని ఎంతో ఆశించిన విద్యార్థి సమాజాన్ని నిరుత్సాహపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యసమితి సభ్యులు కమల్ సురేష్ ,విద్యానగర్ విభాగ్ కన్వీనర్ హరిప్రసాద్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దృహన్,కార్యదర్శి శివశంకర్,యూనివర్సిటీ నాయకులు నితీష్, హరిచందన్,మనీష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామకంఠం భూమిలో అక్రమ చర్చి నిర్మాణాన్ని కూల్చివేయాలి

**అన్యమాత ప్రార్థనలు చేసే**
**వారి కుటుంబాలకు కుల, ఆదాయం పత్రలు నిలిపివేయాలి**

**సంస్థాన్ నారాయణపురం ఎం ఆర్ ఓ కి విశ్వహిందూ పరిషత్ నాయకుల వినతి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా చర్చి నిర్మించి అన్యమత ప్రచారం చేస్తున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వృద్ధులకు, వికలాంగులకు బిర్యానీ, వళ్ళు నొప్పులకు నూనెలు, మాత్రలు ఇచ్చి వారితో ప్రార్థనలు చేయిస్తున్నారు. అక్కడ ప్రార్థనలాల్లో పాల్గొనే వారికి కుల ఆదాయం ధ్రువపాత్రలు ఇవ్వకూడదు అని వినతి సమస్తం నారాయణపురం ఎం ఆర్ ఓ కు వినతిపత్రం దించారు. అదేవిదంగా అక్రమంగా గ్రామ కంఠంలో నిర్మించిన చర్చిని కూల్చివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షులు రాసామళ్ళ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ,వి. హెచ్. పి కార్యకర్తలు నర్సింగ్ కిషోర్,నందగిరి జగత్, చెదురువెల్లి సాయి,ఏనుగు శివ,నూకం వంశీ, కొండా నవీన్,చెదురువెల్లి మహేష్,బోయిని కిరణ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు



## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డిని చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డిని బిజెపి చౌటుప్పల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగాసన్మానించారు చౌటుప్పల్ మండల శాఖ అధ్యక్షులు కైరుకొండ అశోక్, మండల ఉపాధ్యక్షులు నాటి మల్లేష్ గౌడ్, సహాయ కార్యదర్శి నాగమణి, ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతంకై చంద్రశేఖర్ రెడ్డి కృషి చేస్తారని అన్నారు, భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ నుంచి గ్రామ కమిటీ వరకు ప్రతి కార్యకర్త రేపు రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు



## రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయాలని తహసీల్దార్‌కి విన్నతి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 25( వార్త మిర్రర్) : రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల కమిషన్ రానందున అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం సంస్థాన్ నారాయణ పూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం 5000, ఇన్సూరెన్స్, హమాలీ దిగుమతి భరించాలని ఏనెల కమిషన్ ఆ నెలలో డీలర్ ఖాతాలో జమ చేయలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్ను నేరుగా పాత పద్ధతిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు కమిషన్ ఒకేసారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు దూడల బుచ్చయ్య మండల గౌరవ అధ్యక్షుడు మహేశ్వర స్వామి జిల్లా ఉపాధ్యక్షుడు యాదయ్య మండల ఉపాధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొండూరు శంకరయ్య డీలర్లు కొన్ రెడ్డి లక్ష్మయ్య, బి లింగయ్య, పి సత్తయ్య, ప్రతాప్ రెడ్డి జగదీశ్వరి, అనసూయ, వినోద, డి విజయలక్ష్మి, హేమలత, అరుణ్ కుమార్, నరసింహ, రాజు నాయక్ ఆంగోత్ పాండు నాయక్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## బిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బిసి ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సత్యాగ్రహ దీక్ష ఎంతో విజయవంతంగా జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు చట్టపరంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు..సత్యాగ్రహ దీక్షలో ఆర్ కృష్ణయ్య , జాతీయ ఉపాధ్యక్షులు సత్యం , తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి , తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు,ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి , మల్లేపల్లి గ్రామ వాస్తవ్యులైన సిరిగిరి కృష్ణమూర్తి, బీసీ సంఘాల కార్యకర్తలు, పెద్ద ఎత్తున బీసీలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేశారు.

## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్త అనుగ్రహ విగ్రహ పుస్తకవిష్కరణ

**పర్యావరణ పరిరక్షణకై యువత మట్టి గణపతుల ప్రతిమలను నెలకొల్పాలి**

**సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో ఆర్.ఎస్.కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్త అనుగ్రహ విగ్రహ పుస్తకాలను ఆవిష్కరించి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ రాకల శ్రీనివాస్ ఈ పుస్తక ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి మండలం లో యువత, యువజన సంఘాలు, ఇంట్లో నెలకొల్పే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై రేపు జరగబోయే వినాయక చవితికి మట్టి గణపతుల విగ్రహాలను పెట్టి పూజించాలని ఇది తమ వంతు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రముఖ వైద్యులు భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను అందుబాటులో ఉంచి వాటిని వాడేలా చైతన్య పరుస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరపత్రాలు, పుస్తకాలను ప్రచురించి ప్రముఖుల చేత ఆవిష్కరించడం, పర్యావరణం పై ప్రజల్లో అవగాహన తీసుకురావడం సోషల్ మీడియాలో



ప్రకటనలు విడుదల చేస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ డాక్టర్ రమేష్ సాగర్ కి అభినందనలు తెలిపారు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ పుస్తకవిష్కరణలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు ఓరుగంటి రమేష్ గౌడ్, బాత్క అశోక్ యాదవ్, శ్రవణ్ కుమార్, భరత్, సతీష్, ప్రవీణ్ కుమార్, ఎండి రజాక్ పాల్గొన్నారు

## రోడ్డు భవనాలశాఖ మంత్రి ఇలాకాలో రోడ్ల కోసం పాదయాత్ర

**నడ్డి వారి గూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ సిసి రోడ్ నిర్మాణం చేయాలి.. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం**

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....నల్గొండ పట్టణం 9వ వార్డు పరిధిలోని నడ్డివారిగూడెం కు రోడ్డు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నడ్డివారిగూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబుల్ సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నడ్డివారిగూడెం నుండి మన్నెగూడెం గంద వారి గూడెం అక్కలాయగూడెం దేవరకొండ రోడ్డు ప్రకాశం బజార్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ 20 సంవత్సరాలు నల్గొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రోడ్డు భవనాల శాఖ మంత్రిగా 20 నెలలు గా పని చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్ర పట్టణంలో ఉన్న తొమ్మిదో వార్డు నడ్డివారు గూడానికి రోడ్డు లేక అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రాక ప్రాణాలు పోతున్నప్పటికీ రోడ్డు వేయాలని దృష్టి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నడ్డివారిగూడెంలో పాము తేలు ఇతర ప్రమాదాల్లో వైద్యం అందుబాటులోకి రాక నలుగురు మరణించారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు మాట్లాడుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా అధ్యయనం చేస్తున్న క్రమంలో నల్గొండ పట్టణాన్ని సుందరవదనం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి పట్టణ శివారు ప్రాంతాలు విలీన పంచాయితీలను సందర్శించాలని విజ్ఞప్తి చేశారు నలగొండ పట్టణ పరిధిలో తొమ్మిదో వార్డు నడ్డివారిగూడెం దళితవాడగా 40 కుటుంబాలతో ఉన్నది. 79 సంవత్సరాల స్వాతంత్రం కాలంలో జిల్లా కేంద్ర పట్టణ శివారు ప్రాంతం అక్కడికి వెళ్లడానికి రోడ్డు లేదు ప్రమాదాలు జరిగితే 108 కూడా రాలేని పరిస్థితిలో ఉన్నది దళితులను ఊరి అవతల వెలివేయబడ్డ వారిలాగా ఉన్నారని అన్నారు.. వారికి తక్షణమే దేవరకొండ రోడ్డు నుండి నడ్డివారిగూడెం వరకు డబుల్ సిసి రోడ్డు నిర్మించాలని, ఇంటర్నల్ కరెంట్ లైన్లు త్రిబుల్ పేస్ వేయాలని కోరారు. 2013లో మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పథకం పోయింది. గతంలో తేలకంటి గూడెం నుండి మిషన్ భగీరథ ద్వారా వస్తున్న మంచినీరు ఆగిపోయింది. 2019లో అమృత స్కీం ద్వారా మంచినీటి పైప్లైన్లు వేసిన నడ్డివారిగూడెం, లాలయ్యగూడెం, గంధంవారి గూడెం వార్డు పరిధిలోని మరికొన్ని




ప్రాంతాలలో రక్షిత మంచినీరు రావడం లేదని, సింగిల్ ఫేస్ కరెంటు కావడంతో చిన్నపాటి గాలి దుమారం వచ్చిన కాలనీ అంతా అంధకారంలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. 9వ వార్డు పరిధిలోని వెంకటరమణ కాలనీ, న్యూ వెంకటరమణ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గుంతలు తొవ్వి పైప్ లైన్లు వేసి పూడ్చి ట్రావెలింగ్ చేయకపోవడంతో చిన్నపాటి వర్షాలకు బురదమయై ఇండ్ల నుండి బయటకు రాలేని దుస్థితి ఉన్నదని అన్నారు. కొత్తగా పెన్షన్ల కోసం అర్హత కలిగి దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఇండ్ల మీద నుండి విద్యుత్ వైర్లు వెళ్లి ప్రమాదాల అంచున ప్రజలు నివసిస్తున్నారని. గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి కోల్పోయి పట్టణాలకు వలస వచ్చి వార్డు పరిధిలోని కొన్ని కాలనీలలో అద్దె ఇంట్లో ఉంటూ ఉంటున్న పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, అక్కలాయిగూడెం శాఖ కార్యదర్శి బచ్చగొని మల్లేష్, బొమ్మ నాగరాజు, మన్నె అశోక్, నడ్డివారిగూడెం గ్రామస్తులు గట్టిగుండ్ల వీరయ్య, దేవేందర్, యాదయ్య ,వెంకన్న, జేరిపోతుల సైదులు, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, గంజి నాగరాజు, సలివోలు సైదాచారి సర్దార్ అలీ, సీత వెంకటయ్య, కోట సైదులు ,సోషల్ మీడియా ఇన్చార్జ్ భీమగాని గణేష్ వీరబాబు బక్కయ్య శ్రీను గంజి రాజేష్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలి

**ఆశా లకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి...**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ....**

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. అనంతరం డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని డిఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/- పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని తెలిపారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనడంతో భయపడిన ప్రభుత్వం పార్లమెంట్ లో1500-/పారితోషికాలు పెంచుతామని ఈ మాత్రం ప్రకటనైనా చేసిందని అన్నారు. పిక్స్ వేతనం వచ్చేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళు పారితోషకాలు తగ్గించాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇచ్చిన



హామీ అమలు కోసం భవిష్యత్తు లో పోరాడుతామని అన్నారు. జిల్లాలో ఆశా వర్కర్లపై తీవ్రమైన పని భారం పెరిగిందని దీంతోపాటు అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. టీవీ స్ఫుటం డబ్బాలు, ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు, పల్లె దావకాన లో ఊడ్చే పని, టాయిలెట్ లో నీళ్లు పెట్టడం,ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. లెప్రసీ పెండింగ్ బిల్లులు, ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ధర్నాకు ఆశాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి,టీ వెంకటమ్మ,సిఐటియు జిల్లా నాయకులు అవుటర్ రవీందర్, పి సత్యనారాయణ, ఏ సుధీర్, పెంజర్ల సైదులు, యూనియన్ నాయకురాలు వసంత, స్వర్ణ, ఎస్ జ్యోతి,ఎల్ వెంకటమ్మ, బి అనూష, కవిత, పుష్పలత, ఎండి అఫీజ, ఎస్.కె సలీమా, సునీత, పతదితరులు పాల్గొన్నారు.



## కృష్ణసాయి ఎంక్లెవ్ కాలనీ సమస్యలను దశలవారి పరిస్కరిస్తాం: కార్పొరేటర్ శ్రీకాంత్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీ వాసులు కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. సమస్య ల పై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీవాసులు సభ్యులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఈ రోజు తమను కలవడం జరిగినది అని, కృష్ణ సాయి ఎంక్లెవ్ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పి ఎ సి ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కృష్ణ సాయి ఎంక్లెవ్ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని,మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని. శ్రీకాంత్ తెలిపారు, ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని,డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ కె కృష్ణ చారి,సాయి బాబు,వీరేందర్,బివిఎన్ ప్రసాద్‌వెంకట్‌రెడ్డి,శ్రీధర్, సురేందర్‌నాథ్, గోపాల్ రావు పాల్గొన్నారు.



## నిజామాబాద్ ఎంపి అరవింద్ పుట్టినరోజు సందర్భంగా రక్త దానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25 : ఎంపీ అరవింద్ ధర్మపురి పుట్టినరోజు సందర్భంగా సోమవారం రోజు నిజామాబాద్ లో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్ రక్తదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్ మరియు కార్యదర్శి సబితా బూత్ అధ్యక్షులు రవికిరణ్ పాల్గొన్నారు

### బూత్ అధ్యక్షులకు ఆర్థికసహాయం

రాయికల్ మండలం వస్తాపూర్ కి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు సంజీవ్ ఇటీవల మరణించగా సోమవారం రోజు ధర్మపురి అరవింద్ బూత్ కార్యకర్తలు నిధి నుండి వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు రాయికల్ పట్టణానికి చెందిన 31 బూత్ అధ్యక్షులు సంతోష్ గృహప్రవేశం నికి గాను 25000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దీనిలో భాగంగా బూత్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఉంటు తన సొంత కుటుంబంలో సభ్యులుగా చూసుకుంటూ వారికి తోడుగా నిలుస్తున్నందుకు పార్లమెంట్ సభ్యులు అరవింద్ కి రాయికల్ పట్టణ, మండల శాఖ నుండి ధన్యవాదాలు తెలుపారు ఇట్టి కార్యక్రమం లో మండల పట్టణ అధ్యక్షులు ఆకుల మహేష్ కుర్మా మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్, భూమేష్ ఉపాధ్యక్షులు శ్రీను,మహేష్ కార్యదర్శి గడ్డం సబితా సీనియర్ నాయకులు మచ్చ నారాయణ తిరుపతి భిక్కు రాము రవికిరణ్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశ జయప్రదం పట్ల హర్షం.



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ నరేన్ గార్డెన్ లో జరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని ఇంత గొప్పగా విజయవంతం కావడం పట్ల గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్క శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు ,ముఖ్య నాయకులకు ,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ,ఉద్యమకారులకు, సోషల్ మీడియా సైనికులకు, మీడియా సోదరులకు ,పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని ,కార్యకర్తల ఐక్యతను నిరూపిస్తూ ఏకతాటి పై నడిచి సమావేశాన్ని ఇంత ఘనంగా జయప్రదం చేయడం కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే సొంతమని, రానున్న రోజుల్లో కూడా అందరూ ఇలాగె మన ఐక్యతను నిరూపిస్తూ పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరుకుంటున్నాట్లు ఆయన పేర్కొన్నారు.



## అక్రమ చర్చి నిర్మాణాన్ని కూల్చివేయాలి ఎమ్మార్వో కి వినతి

సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 25( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అక్రమంగా చర్చీ నిర్మించి అన్యమత ప్రచారం చేస్తున్నారు. గ్రామ కంఠానికి చెందిన భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి వృద్ధులకు, వికలాంగులకు బిర్యానీ, వళ్ళు నొప్పులకు నూనెలు, మాత్రలు ఇచ్చి వారితో ప్రార్ధనలు చేయిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల ఎమ్మార్వో కి నిర్వాహకుల, అక్కడ ప్రార్థనలాల్లో పాల్గొనే వారికి కుల ఆదాయం ధ్రువపాత్రలు ఇవ్వకూడదు అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిదంగా అక్రమంగా నిర్మించిన చర్చిని కూల్చివేయాలు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షులు రాసామళ్ళ ముత్యాలు, ప్రధాన కార్యదర్శి పట్నం బాలకృష్ణ,వి. హెచ్. పి కార్యకర్తలు నర్సింగ్ కిషోర్,నందగిరి జగత్, చెదురువెల్లి సాయి,ఏనుగు శివ,నూకం వంశీ, కొండా నవీన్,చెదురువెల్లి మహేష్,బోయిని కిరణ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ కల్పించాలి

### జిహెచ్ఎం ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం, భగవద్గీత ప్రదానం

### ఆర్.యు.పి.పి రాష్ట్ర సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25 : ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేని గెజిటెడ్ హెూదా ను 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండలోజు ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ మహెూత్సవ సందర్భంగా ఆయనను ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, చిలుక మర్రి మురళీ మనోహర చారీ, జె గంగనర్సయ్య, యం, బన్న, మోర నరహరి, గాజుల శ్రీనివాస్, తిరుమల మల్లేష్ లు ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఆయన ఉపాధ్యాయ జీవితంలో చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెరీదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు.




## రాయికల్ మండల పాఠశాలల క్రీడలు సెప్టెంబర్ 8న ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25 : జగిత్యాల జిల్లా రాయికల్ ఎం ఆర్ సి. లో మండల విద్యాధికారి రాఘవులు అధ్యక్షతన సోమవారం రోజున మండల వ్యాయామ ఉపాద్యాయుల సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో మండల క్రీడల తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 8వ తేదీన , అండర్ 14, అండర్ 17బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, 9న అండర్ 14, 17 బాలురకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ పోటీలు, 10వ తేదీన అండర్ 14, అండర్ 17బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. క్రీడలను రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహిహించడం జరుగుతుంది. అండర్ 14 లో పాల్గొనే విద్యార్థులకు 1.1.2012 తర్వాత జన్మించినవారు, అండర్ 1లో పాల్గొనే విద్యార్థులలు 1.1.2009 తర్వాత జన్మించిన వారు జన ధృవీకరణ పత్రాలతో హాజరు కావలెను. మిగతా వివరాలకు క్రిష్ణ ప్రసాద్ పిడి 9440037393ని సంప్రదించగలరు. ఈ సమావేశంలో పిడి లు రాజగోపాల్, గంగాధర్, సుజాత, రమేష్, గంగాధర్, కిషోర్, ప్రతాపరెడ్డి, రాజ్ కుమార్, సుప్రియ లు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం. పర్యావరణం ను పరిరక్షిద్దాం ..

### పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమం ను వివేకానంద నగర్ లో పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ కార్యలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ప్రారంభించి, పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ అరికేపూడి గాంధీ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణలో ప్రతి ఓక్కరు భాద్యత తీసుకోవాలని , ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని, మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండలాని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సమాజ హితం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో, పూజించేది పూలతో ,నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి మన సనాతన సంస్కృతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పి ఏ సి ఎమ్మెల్యే చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, ఏం డి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్,సిపిఎం శోభన్, అశోక్ రెడ్డి , కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజలంతా కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలి...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25 : ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం భారత్ సేవా సహకారఫోరం చౌటుప్పల్ ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో బి ఎస్ ఎస్ ఎఫ్ ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళితెలంగాణ చాంబర్స్ చైర్మన్ రెడ్డి రాజు చేతుల మీదుగా మట్టి విగ్రహాల పంపిణీ భారత్ సేవ సహకార ఫోరం గత దశాబ్ద కాలం నుండి సమాజ సేవలు ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఉన్నది. గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో మట్టి వినాయకుల పంపిణీ ఉచితంగా నిర్వహిస్తా ఉంది. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ వద్ద ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలంతా కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెన్ రెడ్డి రాజు పాల్గొని మాట్లాడుతూ భారత్ సేవ సహకార ఫోరం సంస్థ చౌటుప్పల్ ప్రాంతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజాసేవలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్,ని అభినందించారు. ఈ



కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు,ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల,దేవి కేబుల్ అధినేత పోలోజు శ్రీనివాస చారి శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు...



## శ్రీ లక్ష్మీ గణపతి కిరాణం జనరల్ స్టోర్ ప్రారంభించిన భాజపారాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25 పారిశ్రామికంగా ఆర్థికంగా ఎదుగుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించేందుకు కిరాణం, డ్రై ఫ్రూట్స్, కాస్మెటిక్స్, రైస్ మొదలైనవి సరసమైన ధరలకు అందించే విధంగా శ్రీ లక్ష్మీ గణపతి కిరాణం జనరల్ స్టోర్ ను భాజపారాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమానులు వనం ధనుజయ్య, హరికృష్ణ, దూడల బిక్ష గౌడ్, రమణగోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు శాగ చంద్ర శేఖర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,బాల్యం వెంకట చలపతి, గుజ్జుల సురేందర్ రెడ్డీ,బత్తుల జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి,ఉడుగు యాదయ్యగౌడ్,మండల అధ్యక్షులు కైరం కొండా అశోక్, మున్సిపాలిటీ అధ్యక్షలు కడారి కల్పన, ఐలయ్య, ఉడుగు వెంకటేశం గౌడ్, గోశిక నరసింహం,ధర్మకర్త బడుగు శ్రీరాములు,ఉడుగు మల్లేశం,గుర్రం నర్సీమ్మ,అనమోని గోవిందరాజు,దిండు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



## రైతు పంటలకు అవసరమై యూరియాను అందుబాటులోకి తేవాలి

### రాయికల్ మండల బి.ఆర్.యస్ పార్టీ డిమాండ్, ధర్నా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 25 : రైతులకు యూరియా బస్తాల కొరత తీవ్రంగా ఉన్నందున వాన కాలం పంటకు సరిపడా యూరియ వ్యవసాయ సహకార సోసైటీల ఎలాంటి ఆంక్షాలు లేకుండా అందుబాటులో వుంచాలని జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాజి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం రైతులలో కలిసి ర్యాలిగా వెల్లి మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతులకు యూరియా బస్తాలను ప్రవేట్ డీలర్లు ఎక్కువ రేటుకు అమ్మతూ అదనంగా గంట ముందులను వివిధ రకాల నాసిరకపు మందులను తీసుకోవాలని ఒత్తిడి చేస్తూ రైతులకు అధిక భారం పడుతుందని, కావున దీన్ని నివారించి వెంటనే రైతులకు యూరియ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ కుమార్, మండల కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ , మైనార్టి అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ, నాయకులు సంతోష్ రావు , ఎలుగందుల లింగం గౌడ్, ప్రశాంత్ రావు, సుతారి తిరుపతిరెడ్డి, సత్యం గౌడ్, జాన గంగాధర్, చిలుక శ్రీను, భానవత్ వెంకటేష్ , భూక్య లక్ష్మి, ముద్దం నారాయణ, దారవత్ శ్రీను, రాజేశం, అలుపట్ల లక్ష్మణ్, జలపతి రెడ్డి, ఆకుల నరేష్, సంజీవ రెడ్డి, దువ్వక సురేష్, కాయితి సంజీవ్, వినోద్, నరేష్, చిన్నా, గంగారెడ్డి, ఆశాలు, గంగమల్లు, మోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహన్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండల కేంద్రంలోని బిజెపి నూతన కార్యాలయాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి డాక్టర్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి,దూడల బిక్షపతి,గుజ్జుల సురేందర్ రెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్, చినుకుని మల్లేశం యాదవ్,ములుగు వెంకటేశం గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,రమణ గోని శంకర్, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, కయితి రమేష్ గౌడ్,దుర్గా కృష్ణ, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, పుట్టపర్తిని బాలరత్నం, నాటి మల్లేష్ గౌడ్,పర్నే శ్రీనివాస్ రెడ్డి, పి శ్రీనివాస్ చారి,బర్మ నాగరాణి,నూనె మాధవి, దిండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ, మునగాల తిరుపతిరెడ్డి, వనం సత్యనారాయణ, బద్దం రవీందర్ గౌడ్, కోయడ స్వామి గౌడ్,అల్మాస్పేట గౌతమ్,బోయ సంజీవ,తంగేళ్ల వెంకటేశం, తాటి శ్రీనివాస్, మునుకుంట్ల వెంకటేశం గౌడ్, నూనె సహదేవ్,రాధారం సత్తయ్య, లగోని పాండు, తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం: దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25 : సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయకుడిని ప్రతిష్టించే ప్రతి ఒక్కరికి మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపా డాలని మన హిందూ సంప్రదాయాలు కాపాడుతూ గౌరవించుకోవాలని ప్రతి ఒక్కరికి ప్రతిగా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను



## సుందర్ నగర్ లో బెల్ట్ షాపులు బంద్ చేయాలి

### సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు

మిర్యాలగూడ, ఆగష్టు 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం సుందర్ నగర్ యువత మత్తుకు బానిస కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని బెల్టు షాపులు బంద్ చేయించాలని సామాజిక కార్యకర్తలు ఆకారపు సైదులు, పెరుమాళ్ల కుమారి అన్నారు. సోమవారం సైదులు ఇంట్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సుందర్ నగర్ జనాభా 2500కాగా 23 బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉన్నాయని వారన్నారు. 100 మందికి ఒక షాపుల ఉందన్నారు. యువకులు పగలు రేయి మద్యం, గంజాయితో జోగుతున్నారని జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యక్రమాలు, మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడం, అరాచకాలు చోటు చేసుకుంటు న్నాయ న్నారు. మద్యం మత్తులో హంగామా చేస్తున్నారని, బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సుందర్ నగర్ పరిస్థితి ఆందోళన కరంగా ఉందని, బెల్టు షాపులు, గంజాయి నిర్మూలించాలన్నారు. సుందర్ నగర్ ను సంస్కరించాలని వారు కోరారు. సమావేశంలోసుందర్ నగర్ వాసులు బి. వెంకటయ్య, బి.నర్సింహ, నీలకంఠంనాయక్, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు వాడుదాం పర్యావరణాన్ని కాపాడుదాం"



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 25

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించుకోవాలని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి గుడ్డేటి సుజిత్ విజ్ఞప్తి చేశారు."ప్రతి ఏడాది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వల్ల జలమార్గాలు, చెరువులు,వాగులు, నదులు తీవ్రంగా కలుషితం అవుతున్నాయి.ఆ రసాయనాల ప్రభావం వల్ల చేపలతో పాటు నీటి జీవ వ్యవస్థ మొత్తం నాశనం అవుతుంది.భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలంటే మట్టి విగ్రహాలు ఉపయోగం తప్పనిసరి" అని అన్నారు.గ్రహాల రూపకల్పనలోను, వాటి వినియోగంలోనూ స్థానిక కూలీలు,శిల్పిలు, మట్టి కార్మికులు ఆధారపడతారని, మట్టి విగ్రహాలు వాడటం వల్ల వారికి ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో యువతను పర్యావరణ పరిరక్షణలో ముందుండి అవగాహన కల్పించాలని,ప్రతి ఇంటా మట్టి విగ్రహాలనే ప్రతిష్టించాలని గుడ్డేటి సుజిత్ పిలుపునిచ్చారు





## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ఆగస్టు 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మిర్యాలగూడ మండలస్థాయి పాఠశాలల క్రీడ పోటీలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం ప్రారంభించారు. అండర్ 14, ,17బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలానికి రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని కోరారు. ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీడిలను కోరారు. కార్యక్రమంలో ఎంఇఓ లావూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవినాయక్ పీడీలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం, మనోహరి, ఇందిర పాల్గొన్నారు

## మహిళ గురించి ఏమైనా ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి



మిర్యాలగూడ , ఆగస్టు 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన రావు పద్మ, భర్త వేణుగోపాల్ రెడ్డి, గృహిణి ఇంట్లో నుండి ఎవరికి తెలియకుండా ఈ నెల 23న వెళ్లిపోయినట్టు ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సి హెచ్ మోతిరాం తెలిపారు. తను ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు ఎరుపు రంగు చీర ధరించినది, ఎత్తు సుమారు 5'6" అడుగులు, తను ఎరుపు రంగులో ఉంటుందని తెలిపారు. మిర్యాలగూడ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సదరు మహిళ గురించి ఏమైనా ఆచూకీ తెలిసి ఉంటే మిర్యాలగూడ ఇన్స్పెక్టర్ మోతిరాం 871 26 70149,ఎస్ఐ సైదిరెడ్డి 9014555290 ఫిర్యాది కందిమల్ల లక్ష్మమ్మ నంబర్లకు 8686304024 తెలపాలన్నారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బంటు



మిర్యాలగూడ, ఆగస్టు 25:- (వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర సిపిఐ 4వ మహాసభ మేడ్చల్ జిల్లా గాజులరామారం మహారాజ ఫంక్షన్ హాల్ లో ఈనెల 20, 21, 22న జరిగిన రాష్ట్ర మహాసభలలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మిర్యాలగూడకు చెందిన బంటు వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఐ జిల్లా నాయకత్వం నమ్మకంతో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సిపిఐ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజలను మమేకం చేసుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన యూరియా కోటాను యుద్ధ ప్రాతిపదికపైన పంపించాలన్నారు. ఇప్పటికి రైతులు యూరియా కోసం ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను బేషరతుగా అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను పార్టీలకతీతంగా అర్హులైన పేదలందరికీ అవకాశం కల్పించాలన్నారు. సమస్యలపై ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు



## మహేశ్వరం నియోజకవర్గం దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 24 .. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్ నగర్ డివిజన్ లో పంజాల అనిల్ కుమార్ కాలనీ, గాయత్రీ నగర్, వెంకట సాయి నగర్ కాలనీ, శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశద్వారము ప్రారంభోత్సవం మరియు వార్షిక ఉత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి ఆలయ అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలతో ఆలయకమిటి వారు మెమోంటో శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు, కాలనీ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతు లేనిదే రాజ్యం లేదు.. అలాంటి రైతు కంట కన్నీరు.

### - కాంగ్రెస్ వైఫల్యాల పై రైతుల పక్షాన బీజేపీ వినతి



కల్వకుర్తి ఆగస్టు 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు బండెల రామచంద్రారెడ్డి, హాజరై వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించిందని తీవ్ర విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో యూరియా,ఇతర రసాయన ఎరువుల కొరత రైతులను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టేసిందని తెలిపారు.రైతులకు ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంట నష్టాలు తప్పవు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన వ్యూహంతో ముందుకువచ్చి,ఎరువుల సరఫరా నిరవధికంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి మండల రెవెన్యూ అధికారికి తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించాలని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.అలాగే గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడం మానుకోవాలని హెచ్చరించారు.బీజేపీ రైతుల పక్షాన నిలబడి,వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి సీనియర్ నాయకులు కృష్ణగౌడ్ జిల్లా ఉపధ్యక్షుడు బొడ నరసిహ్మా పట్టణ అధ్యక్షులు బబిదేవ్ జిల్లా కాన్సిల్ సభ్యులు కిష్టారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ గారు, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు రహ్మతులా pacs వైస్ చైర్మన్ శ్యాంసుందర్ గగధర్ మండల ప్రధాన కార్యదర్శులు బచలకుర శ్రీశైలం శ్రీను ముదిరాజ్ నప శివ ఉపాదేక్షులు బాలకృష్ణ రాజశేఖర్ పానుగంటి శివ మంద రజురెడ్డి లిగారెడ్డి నాగరాజు సురేష్ గౌడ్ వెంకటేష్ వినయ్ రెడ్డి అంజన్యులు అయోధ్య పాల్గొన్నారు.

# పనుల జాతరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ఆగస్టు 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో పనుల జాతరలో భాగంగా సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మాణ పనులను ప్రారంభించారు. అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండాలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు. అడవిదేవులపల్లి మొల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు.దామరచర్ల మండలం బెట్టె తండాలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేసారు.మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్, సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు.వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు.మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు అందుకుంటుందన్నారు. మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే విద్యా కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలు ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, వేములపల్లి, అడవిదేవులపల్లి, దామరచర్ల ఎంపీడిఓలు ఎం. శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, రాగ్యానాయక్, స్పెషల్ ఆఫీసర్ పత్యానాయక్, మిర్యాలగూడ, దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు రేఖల మమత, ఎన్. చంద్రకళ, పిఆర్ ఎఇ రాజేశ్వరి, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, డి.స్కైల్యాబ్ నాయక్, డి. రవితేజ, పొదిల శ్రీనివాస్, బసవయ్య గౌడ్, మాలి కాంతారెడ్డి, గుండు నరేందర్ చౌగాని వెంకన్న, సూర్యనాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాలు...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బిందెశ్వర్ ప్రసాద్ మండల్ వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరుపుకొనడం విశేషమైన కార్యక్రమం. సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 42 శాతం బీసీలకు రిజర్వేషన్ గురించిధర్నా కార్యక్రమం ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో జరిగింది. ఆ కార్యక్రమంతో పాటు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భం పురస్కరించుకొని ఆర్ కృష్ణయ్య బీపీ మండల్ చిత్రపటానికి పూలదండలతో పూలతో సత్కరించి మండల్ ఆశయాలను సాధిద్దాం అని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గత 70 సంవత్సరాలలో బీసీలకు అన్ని విధాల అన్యాయం జరిగింది రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్యం మిగతా రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్ లేనందున అన్యాయానికి గురి అవుతూనే ఉన్నారు. బీపీ మండల్ గారి 40 సిఫార్సులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం 42% బిసి లకు రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొనడం జరిగింది అందుకుగాను తప్పకుండా ఈ స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి రిజర్వేషన్లు డిక్లేర్ చేసి జీవోను జారీ చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా రాష్ట్రపతి ఆమోదం తర్వాత ఎంపీ ఎమ్మెల్యేలకు కూడా 50% పైన ఉన్న బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజకీయంగా ఆర్థికంగా న్యాయం చేయాలని పేర్కొనడం జరిగింది.భేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు తన సందేశంలో పోరాడితేనే తప్ప మనకు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం జరగదని అడుక్కుంటే మనకు అధికారం రాదని అధికారమే అంతిమ లక్ష్యమని అధికారం కోసమే మనం బీసీ లందరూ కులాలు , సంఘాలు మరియు చైతన్యవంతులైన ప్రజాప్రతినిధులు, పెద్దలు, అభిమానులు ఏకమై పోరాటం చేయాలని ఉద్యమ రూపంలో ఉధృతంగా తెలంగాణ రాష్ట్ర సాధించినట్లు మనం బీసీలకు రిజర్వేషన్ల తో పాటు ఆర్థిక సామాజిక రాజకీయ అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర బిసి , యస్ టీ మైనార్టీ ప్రజలందరూ మద్దతు పలకాలని ముఖ్యంగా బీసీల అందరూ ఏకం కావాలని ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ యొక్క ప్రజలను కలుపుకొని బహుజన రాజ్యం అధికారం సాధించాలని పేర్కొనడం జరిగింది ప్రజలారా పేద ప్రజలారా నిరుపేదలరా ముఖ్యంగా లక్షలు ఖర్చు అవుతున్న వైద్యం,విద్య మన పిల్లలకు అందుబాటులో లేదు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ అరకొర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందున నాణ్యమైన విద్య సాంకేతిక విద్య లాంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందుబాటులో లేవు. పేదలందుకోలేకపోతు న్నారు కేవలం ధనస్వామ్యం డబ్బులున్నవాళ్లే చదువులు చదువు కోవడం ఈ రోజుల్లో ప్రతి కార్పొరేట్, విద్య, ఆసుపత్రుల్లో వైద్యము ఖర్చులు లక్షల్లో అయింది కాబట్టి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ప్రజలారా తప్పకుండా మీరు ముందుకు వచ్చి అన్నిటికీ సమస్యల పరిష్కారమైన మాస్టర్ కి అధికారం సాధించుట. పోరాటం చేద్దామని మీరందరూ పాల్గొని సహకరించాలని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది అగ్రవర్ణాల వారైనా మీరు న్యాయం చేయలేదు. న్యాయం జరిగే వరకు మండల్ మండల్ స్ఫూర్తితో పోరాడుదాం.బిందేశ్వర ప్రసాద్ మండల్ ఆశయాలను సాధిద్దాం బిందేశ్వర్ ప్రసాద్ అమర్ హెందేశ్వర్ ప్రసాద్ 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలి సామాజిక ఆర్థిక న్యాయం సాధించే వరకు పోరాటం ఆగదని స్లోగన్లు చేస్తూ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణ అన్న దేరి రామచంద్ర యాదవ్ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులుఅందెల సత్యనారాయణ యాదవ్, యువ నాయకుడు కార్యదర్శి చిన్న శ్రీశైలం యాదవ్ అభిమానులు బీసీ కార్యకర్తలు పెద్దలు ధర్నాలు కూర్చున్న పెద్దలు భారీ ఎత్తున బీసీలందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## అమరుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం: సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి

దేవరకొండ ఆగస్టు 25 వార్త మిర్రర్ :కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )సీనియర్ నాయకులు కాటం పెద్ద లక్ష్మయ్య గారి 2వర్ధంతి సందర్భంగా పడమటి పల్లి గ్రామంలో వారి స్మారక స్థూపం వద్ద స్మారక స్తూపానికి చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులు అర్పించిన సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య అనంతరం వారు మాట్లాడుతూ..... అమరుల ఆశయాలను కొనసాగించటం కొరకు వారి పోరాట స్ఫూర్తిని అలవర్చుకొని ముందుకు సాగాలని కామ్రేడ్ కాటం లక్ష్మయ్య నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా కడవరకు కమ్యూనిస్టులో కొనసాగి మరణించడం గర్వించదగ్గ విషయమని ఆయన మరణం కుటుంబానికి,పార్టీకి తీరని లోటని అన్నారు.లక్ష్మయ్య ఆశయ సాధన కోసం పునరంకితమవ్వాలని కోరారు.రంగురంగుల కండువాలు మారుస్తున్న ఈ రోజుల్లో ఎర్రజెండా పార్టీలో లక్ష్మయ్య కడవరకు కొనసాగడం గొప్ప విషయమని,సీపీఐ పార్టీ క్రమశిక్షణకు, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.లక్ష్మయ్య తోపాటు కుటుంబం ఇప్పటికి కమ్యూనిస్ట్ పార్టిగా ఉండడం గర్వకారణం వరన్నారుఈ కార్యక్రమంలో శాఖ సహాయ కార్యదర్శి కాటం గోవర్ధన్, నాయకులు కిన్నెర భారీములు, పల్లె ప్రభాకర్,ముడి రాజు, దాసరి మహేష్,కాటం హరికృష్ణ, పి భాస్కర్,కాటం కైలాసం,బొడ్డుపల్లి అయోధ్య, కాటం బక్కలయ్య,నారిమల్ల లక్ష్మయ్య,కె మహేష్,కాటం లింగామయ్య కుటుంబ సభ్యులు తదితరులు వున్నారు.





## వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలి.. ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలిగించకూడదు: రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 25: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా యువతకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఎస్ ఐ సుధీర్ రావు మాట్లాడుతూ నవరాత్రులు వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని, డీజే లకు ఎలాంటి పర్మిషన్ ఉండదని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలిగించకూడదని, శాంతియుతంగా భక్తితో, భజనలతో నిమజ్జనం చేయాలని ఆయన అన్నారు. ఏఎస్ఐ దేవేందర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ గౌడ్, కానిస్టేబుల్ మనోజ్, గ్రామ నాయకులు, యూత్ కార్యవర్గ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రాకను నిరసిస్తూ ఠాగూర్ ఆడిటోరియం ముఖద్వారం వద్ద పసుపుతో కడిగిన బీఆర్ఎస్వి నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 25... ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియానికి ముఖ్యమంత్రి వచ్చినందుకు నిరసనగా పసుపు నీళ్లతో శుభ్రం చేశారు. దీనితో ఓయూ బీఆర్ఎస్వి నేతలను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు వారిని మళ్లీ అరెస్టు చేసి ఓ యూ పీఎస్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శిలుజేడీ అనిల్,నాగారం ప్రశాంత్,రాష్ట్ర సహాయ కార్యదర్శి వేల్పుకొండ రామకృష్ణ ,పవన్ ,సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.